క్లుప్తంగా

నియోజకవర్గ సమస్యలపై దృష్టి పెట్టాలి

వైరా: వైరా నియోజకవర్గంలో పలు సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం వివిధ శాఖల ద్వారా నిధులు కేటాయించాలని వైరా ఎమ్మెల్యే లావుడ్యా రాములునాయక్ ఆదివారం అసెంబ్లీలో ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజల సౌకర్యార్థం వైరాలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల, 100 పడకల ఆస్పత్రి ఏర్పాటు చేయాలని, వైరా పీహెచ్‌సీని 100 పడకల ఆస్పత్రిగా అప్‌గ్రేడ్ చేయాలన్నారు. అదే విధంగా వైరా పట్టణంతో పాటు వివిధ మండలాలను కలిపే రహదారుపై ఉన్న లోలెవల్ బ్రిడ్జిల వల్ల ఏటా వానాకాలంలో వరదలు వచ్చి ప్రజలు ఇబ్బందులు పడుతున్నార న్నారు. ఈ లో లెవల్ బ్రిడ్జిలను హైలెవల్ బ్రిడ్జిలుగా మార్చడానికి నిధులు కేటాయించాలన్నారు. దీనిపై ఆయా శాఖల మంత్రులు సానుకూలంగా స్పందించినట్లు ఆయన తెలిపారు.

కంప్యూటర్ ఆపరేటర్లను క్రమబద్ధీకరించాలి..

సత్తుపల్లి: రాష్ట్ర వ్యాప్తంగా వివిధ శాఖల్లో కంప్యూటర్ ఆపరేటర్లుగా పనిచేస్తున్న సుమారు 334 మందిని క్రమబద్ధీకరించాలని ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య ఆదివారం అసెంబ్లీ సమావేశంలో ప్రస్తావించారు. మిషన్ భగీరథ పథకంలో భాగంగా గత 20 నుంచి 25 ఏళ్లుగా పని చేస్తున్న టెంపరరీ వర్కర్లకు సక్రమంగా వేతనాలు ఇవ్వాలని, మిషన్ భగీరథ ల్యాబ్‌లో కూడా పని చేస్తున్న వారి సమస్యలపై దృష్టి సారించాలని కోరారు. ఇందుకు స్పందించిన రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖామంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి మాట్లాడుతూ.. సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

బీఆర్‌ఎస్‌లో చేరికలు

బోనకల్: మండలంలోని గోవిందాపురం(ఎల్) గ్రామంలో పలు పార్టీల నుంచి ఆదివారం బీఆర్‌ఎస్‌లో పలు కుటుంబాలు గ్రామశాఖ అధ్యక్షుడు ముత్తారపు వెంకటి ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి మధిర ఏఎంసీ డైరెక్టర్ కంచర్ల బాబు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరినట్లు తెలిపారు. కార్యక్రమంలో ముత్తారపు తిరుమలి, రామారావు, రమేష్, కుక్కల భూషి, వీరబాబు, రాజ్‌కుమార్, జయరాజు, యాకోబు, ఆదూరి రాదాకృష్ణ, నగేష్, కన్నెపోగు మల్లేష్, ఇరుగు మైసయ్య, ఏసుపోగు నాగేశ్వరరావు, నవీన్ తదితరులు ఉన్నారు.

అంగన్‌వాడీ కేంద్రంలో సీమంతం వేడుకలు

మధిర: మాటూరు పేట అంగన్‌వాడీ కేంద్రంలో ఆదివారం గర్భిణులకు సీమంతం వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రావూరి శివనాగకుమారి పాల్గొని గర్భిణులకు సాంప్రదాయ పద్ధతిలో పూలు, పండ్లు అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. అంగన్‌వాడీ కేంద్రంలో ఉచితంగా అందించే పోషకాహార పదార్థాలను తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సీహెచ్ స్వామి, అంగన్‌వాడీ సూపర్ వైజర్ అన్నపూర్ణాదేవి, టీచర్లు సంధ్య, వరలక్ష్మి, సునీత, నాగేంద్ర, అంజలి తదితరులు పాల్గొన్నారు.

9న ఆదివాసీ దినోత్సవం

ఏన్కూరు: ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలను ఈ నెల 9న మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించాలని ఆదివాసీ సంక్షేమ పరిషత్ మండల నాయకులు పూసం సుధీర్ కోరారు. మండల కేంద్రంలో ఆదివారం ఆదివాసీ సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జూలూరుపాడు, ఏన్కూరు మండలాల్లోని ఆదివాసీలతో మండల కేంద్రంలోని ఠాగూర్ కల్యాణ మండపంలో సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఆదివాసీ సోదరులందరు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఆదివాసీ నాయకులు రోషయ్య, గంగరాజు, సురేష్ పాల్గొన్నారు.

అదనపు దుస్తులు అందజేయండి

మధిర: ఇళ్లలో అదనంగా ఉన్న పాత, కొత్త దుస్తులను మహాత్మా గాంధీ ఓల్డ్ క్లాత్ బ్యాంకుకు అందజేయాలని ఈ సంస్థ నిర్వాహకుడు, సామాజిక సేవకుడు లంకా కొండయ్య కోరారు. స్థానిక ఆజాద్ రోడ్డులో కొండయ్య నిర్వహిస్తున్న మహాత్మా గాంధీ ఓల్డ్ క్లాత్ బ్యాంకు నుంచి ఆదివారం కొంతమంది వారికి అవసరమైన దుస్తులను ఉచితంగా తీసుకొని వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సేవా కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు.

జనసేన పార్టీ అభివృద్ధికి కృషి

ఎర్రుపాలెం: మండలకేంద్రంలో జనసేన పార్టీ మండల మహిళా కమిటీ సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ మండల కమిటీ అధ్యక్షుడు మిర్యాల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. పార్టీ పురోగతికి ప్రతి ఒక్కరూ తమ వంత కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో నాయకులు యర్రంశెట్టి శ్రీదేవి, మిర్యాల లక్ష్మి, బేబి లక్ష్మి, అజిత్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

బాబోయ్.. కుక్కలు



కొణిజర్లలో గుంపులుగా సంచరిస్తున్న వీధి కుక్కలు

- స్థానికులపై తరచూ దాడులు
- భయాందోళనలో ప్రజలు
- పట్టించుకోని అధికారులు, ప్రజా ప్రతినిధులు

నగరం, పట్టణం, పల్లె అన్న తేడా లేకుండా వీధి కుక్కల స్వైర విహారంతో ప్రజలు బెంబేలెత్తుతున్నారు. పిల్లల మొదలు పెద్దల వరకు ఇంట్లో నుంచి బయటకు వెళ్లేందుకు హడలిపోతున్నారు.

కొణిజర్ల: మండల కేంద్రంలోని పలు గ్రామాల్లో వీధి కుక్కలు విచ్చలవిడిగా తిరుగుతున్నాయి. రోడ్లపై ప్రయాణించే వాహనదారులు, కాలినడకన వెళ్లే వారి వెంట పడి మరీ కరుస్తున్నాయి. ముఖ్యంగా చిన్నపిల్లలు కనిపిస్తే చాలు పీక్కుతింటున్నాయి. పదుల సంఖ్యలో రోడ్లపై తిరుగుతూ కనబడ్డ వారి వెంట పడుతుండడంతో పిల్లలు, పెద్దలు భయాందోళనకు గురి అవుతున్నారు.

పెరుగుతున్న బాధితులు..

కుక్కల సంఖ్య విపరీతంగా పెరగడంతో కుక్క కాటుకి గురైన బాధితుల సంఖ్య రోజురోజుకూ పెరుగుతుంది. దీంతో కొణిజర్ల, పెద్దగోపతి పీహెచ్‌సీలకు పదుల సంఖ్యలో బాధితులు చేరుతున్నారు. ప్రభుత్వ ఆస్పత్రులే కాకుండా ప్రవేట్ వైద్యం చేయించుకునే వారుకూడా ఉన్నారు. గత ఏడాది కాలంగా రెండు పీహెచ్‌సీల పరిధిలో సుమారు 124 మంది కుక్కకాటు వ్యాక్సిన్ వేయించుకున్నట్లు తెలిసింది.

భయాందోళనలో ప్రజలు..

పిచ్చి కుక్కలు, వీధి కుక్కలు వీధుల్లో ప్రయాణించే వ్యక్తులపై దాడికి పాల్పడడంతో వారు భయాందోళనకు గురౌతున్నారు. పోని వాటిపై తిరిగి దాడి చేద్దామనుకుంటే.. వీధి కుక్కలను చంపొద్దని కోర్టు ఆదేశాలు జారీ చేశాయి. దీంతో చేసేదేంలేక తాము ఏమి చేయలేక పోతున్నామని పంచాయతీ పాలక మండలి సభ్యులు వాపోతున్నారు. కనీసం అధికారులు స్పందించి వీధి కుక్కల బెడద తొలగించాలని ప్రజలు కోరుకుంటున్నారు.

వెంట పడి మరీ కరుస్తున్నాయి..



వీధి కుక్కలు చిన్న – పెద్ద తేడా లేకుండా అటు పట్టణాలు, ఇటు గ్రామాల్లో వెంట పడీ మరీ కరుస్తున్నాయి. ఒకప్పుడు కోతులు, ఇప్పుడు కుక్కలు. అధికారులు చర్యలు తీసుకోని కుక్కల బెడద తొలగించాలి.

– జి.వెంకటేశ్వర్లు, కొణిజర్ల

అధికారులకు విన్నవించాం..



గ్రామాల్లో కుక్కల దాడులు గురించి ఉన్నతాధికారులకు విన్నవించాం. కుక్కల బెడద తొలగించడానికి ఉన్నతాధికారుల ఆదేశాలు, సూచనలు పాటిస్తాం. ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండి తగిన జాగ్రత్తలు తీసుకోవాలి.

– ప్రభాకరరెడ్డి, ఎంపీఓ, కొణిజర్ల

సైబర్ నేరాలపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న ఎస్సై రాజేందర్, సిబ్బంది

చింతకాని: మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్లో చింతకాని పోలీసులు సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై రాజేందర్ మాట్లాడుతూ.. సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ఎస్సై రాజేందర్ తెలిపారు. మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్‌లో ఖమ్మం పోలీస్ కమిషనర్ విష్ణు ఎస్ వారియర్ ఆదేశాల మేరకు సైబర్ నేరాలపై ఆదివారం చింతకాని పోలీసులు ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. ఎవరైనా సైబర్ మోసానికి గురైతే వెంటనే స్థానిక పోలీసులకు, 1930 నంబర్‌కు డయల్ చేసి ఫిర్యాదు చేయాలన్నారు. సైబర్ నేరగాళ్లు పలు రకాల మొబైల్ యాప్‌ల ద్వారా నేరాలకు పాల్పడుతున్నారని, వారి పట్ల జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాసరావు, కానిస్టేబుళ్లు గుంటి శ్రీనివాసరావు, జి.శ్రీనివాసరావు, పలు పార్టీల నాయకులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్‌దే అధికారం



కల్లూరురూరల్: హనుమాతండాలో ప్రచారంలో పాల్గొన్న కోటూరి మానవతారాయ్, తదితరులు

కల్లూరురూరల్/వేంసూరు: రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కోటూరి మానవతారాయ్, కాంగ్రెస్ పార్టీ నాయకుడు కొండూరు సుధాకర్ అన్నారు. వేంసూరులోని కల్లురుగూడెంలో, కల్లూరులోని హనుమాతండాలో వారు ఇంటింటికీ తిరిగి ప్రచారం నిర్వహించి కాంగ్రెస్ మేనిఫెస్టోను వివరించారు. ఈ సందర్భంగా మానవతారాయ్‌ను గిరిజనులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అట్లూరి సత్యనారాయణరెడ్డి, పూర్ణచంద్రరెడ్డి, బండి శ్రీనివాసరెడ్డి,రంగారెడ్డి, ప్రసాద్, రవీంద్రరెడ్డి, కోటిస్వామి, నర్సారెడ్డి, గుగులోతు ప్రసాద్, రావి నాగేశ్వరరావు, సైదేశ్వరరావు, రవికుమార్, మల్సూర్ తండా ఉపసర్పంచ్ బాలానాయక్, లోకేసింగ్, హుస్సైన్, రాములు, శివాజీ తదితరులు పాల్గొన్నారు.

గద్దర్ మృతి కళారంగానికి తీరని లోటు

సత్తుపల్లి/సత్తుపల్లిరూరల్/తల్లాడ: ప్రజా గాయకుడు గద్దర్ మృతి కళారంగానికి తీరని లోటని పలువురు కళాకారులు, నాయకులు అన్నారు. ఆదివారం గద్దర్ మృతి చెందటంతో వారు సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మాటనే తూటాగా మలిచి.. అట్టి తూటాను పాటగా మార్చి పీడిత ప్రజలను గుండెల్లో నిలిచిన ప్రజా ఉద్యమ నేతగా అభివర్ణించారు. పొడుస్తున్న పొద్దు మీద నడుస్తున్న గానమా అంటూ తెలంగాణ ఉద్యమాన్ని ఉద్రుతలూగించి తెలంగాణ ఉద్యమాన్ని నాలుగుకోట్ల ప్రజల గుండెల్లో నింపిన మహోన్నత శక్తి అన్నారు. సంతాపం తెలిపిన వారిలో సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య, మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్, కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్, కొండూరు సుధాకర్, టీపీసీ ప్రధాన కార్యదర్శి కోటూరి మానవతారాయ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కాపా సుధాకర్, దగ్గుల రఘుపతిరెడ్డి, కిటికి కిరణ్, గోపిశెట్టి వెంకటేశ్వర్‌రావు, యర్రి నరసింహారావు, గొడుగునూరి లక్ష్మీరెడ్డి, రసమయి కళాసమితి అధ్యక్షుడు రావుల గోపయ్య గౌడ్‌లు ఉన్నారు.

ఎమ్మెల్యే సండ్రకు కృతజ్ఞతలు

కల్లూరు: అసెంబ్లీ సమావేశాల్లో గోపాలమిత్రల సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసిన ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్యకు గోపాలమిత్రల సంఘం డివిజన్ అధ్యక్షుడు ఖమ్మంపాటి అప్పారావు కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 1,500 మంది గోపాలమిత్రలు పని చేస్తున్నార న్నారు. వారికి గతంలో రూ.3500 వేతనం చెల్లించేవారన్నారు. ఈ విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా అసెంబ్లీలో గోపాలమిత్రల కోసం పోరాడి రూ.8500 వేతనం పెంచే విధంగా చేశారన్నారు. పశువుల సంపద పెంచడంలో రైతులకు అవగాహన కల్పించడం, నట్టల నివారణ, గాలికుంటు వ్యాధులు, గురక వ్యాధి టీకాలకు అన్ని గ్రామాల్లో తిరుగుతూ రైతులకు సేవలందిస్తున్నారని తెలిపారు. పశు సంవర్ధక శాఖలో ఖాళీగా ఉన్న ఆఫీస్ సబార్డినేట్ పోస్టులకు సీనియర్ గోపాలమిత్రలను నియమించి ఆదుకోవాలన్నారు. కార్యక్రమంలో గోపాలమిత్రల సంఘం నాయకులు వెంకటేశ్వర్లు, కోటేశ్వరరావు, విజయ్‌కుమార్, కృష్ణప్రసాద్, వెంకటేశ్వర్లు, శివకృష్ణ, రవికుమార్, నాగిరెడ్డి, రమేష్, భాస్కర్, హనుమంత్, మాధవి తదితరులు పాల్గొన్నారు.

సేవాకార్యక్రమాలు అభినందనీయం

సత్తుపల్లిటౌన్: లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో.. సత్తుపల్లి పట్టణంలోని బస్టాండ్ రింగ్‌సెంటర్, ప్రభుత్వాస్పత్రి, పాతసెంటర్లలో నిరుపేదలు, అడ్డా కూలీలకు అల్పాహారాన్ని అందించారు. సత్తుపల్లికి చెందిన బొల్లుపల్లి శిరీష పుట్టినరోజు సందర్భంగా అందిచిన అల్పాహారాన్ని కాంగ్రెస్ నాయకురాలు మట్టా రాగమయి చేతుల మీదుగా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నారాయణవరపు శ్రీనివాస్, లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు కృష్ణయ్య, కార్యదర్శి రమేష్, కోశాధికారి శ్రీనివాసరావు, సాంబశివరావు, ఉమామహేశ్వరరావు, బి.మధుసూదన్ రాజు, ఆదిశ్యామ కృష్ణ, సత్యనారాయణ, సింగరేణి రవి, పద్మిని, రమ, ఆనంద్, ఫకృద్దీన్, చెన్నారావు, గణేష్ పాల్గొన్నారు.

ప్రభుత్వాలు స్పందించాలి



ర్యాలీ నిర్వహిస్తున్న పాస్టర్లు, ముస్లిం మైనార్టీలు

కొణిజర్ల: మణిపూర్‌లో జరుగుతున్న ఘటనలపై కేంద్రం, మణిపూర్ ప్రభుత్వాలు స్పందించాలని పాస్లరు, ముస్లిం మైనార్టీల నేతలు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మండల పాస్టర్లు, ఇవాంజలిస్ట్ అసోసియేషన్, ముస్లిం మైనార్టీలు ఆదివారం కొణిజర్లలో శాంతియుత ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీకి సర్పంచ్ సూరంపల్లి రామారావు సంఘీభావం ప్రకటించారు. కార్యక్రమంలో పాస్టర్లు కొమ్ము యాకోబు, కంచర్ల జనక, కనకపూడి అబ్రహం, కె.రాజేంద్రకుమార్, యం.వినోద్‌కుమార్, పి.బెంజిమన్, ఎస్.ఇర్మియాజాన్, షడ్రక్‌పాల్, యేషయా తదితరులు పాల్గొన్నారు.

ఎస్సైగా రవికిరణ్ ఎంపిక



రవికిరణ్

మధిర: మధిర పట్టణానికి చెందిన రవికిరణ్ ఆదివారం ప్రకటించిన తెలంగాణ సబ్ ఇన్స్‌పెక్టర్ ఆఫ్ పోలీస్ సివిల్ ఫలితాల్లో ఎస్సైగా ఎంపిక అయ్యాడు. ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న జి.యోహాన్, సునీత దంపతుల కుమారుడు రవికిరణ్ ఎస్సైగా ఎంపిక కావడంతో పీఆర్‌టీయూ నాయకులు ఆర్.రంగారావు, ఆర్.బ్రహ్మారెడ్డి, కిరణ్, రవికుమార్, పలువురు నాయకులు తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

ఘనంగా స్నేహితుల దినోత్సవం

తల్లాడ: తల్లాడ మండలంలో ఆదివారం స్నేహితుల దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా స్నేహితులందరూ కలుసుకొని ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. యువతీ యువకులు ఫ్రెండిషిప్ బ్యాండ్ కట్టుకున్నారు.

ఎకరానికి రూ.కోటి పరిహారం అందించాలి



రైతుల భూములను పరిశీలిస్తున్న టీడీపీ నాయకులు

చింతకాని: నాగపూర్ నుంచి అమరావతి వరకు నిర్మించే గ్రీన్‌ఫీల్డ్ జాతీయ రహదారి భూ నిర్వాసితులకు ఎకరానికి రూ.కోటి పరిహారాన్ని అందించాలని టీడీపీ ఖమ్మం పార్లమెంట్ ఉపాధ్యక్షుడు కొండబాల కరుణాకర్ డిమాండ్ చేశారు. జాతీయ రహదారి నిర్మాణానికి అధికారులు సర్వే చేసిన కొదుమూరు, వందనం గ్రామాలకు రైతుల భూములను టీడీపీ నాయకులు ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఖమ్మం నగరానికి అతి దగ్గరలో ఉండి ఎకరం రూ.2 కోట్ల విలువ చేసే భూములకు కేవలం రూ.24 లక్షలు మాత్రమే రైతులకు పరిహారంగా చెల్లించటం అన్యాయమని తెలిపారు. పంట పొలాల్లో ఉన్నటువంటి బావులు, పైపులైన్ల నిర్మాణాలకు కూడా నష్టపరిహారాన్ని అందించాన్నారు. రైతులకు న్యాయం చేసిన తర్వాతనే రహదారి పనులను చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో టీడీపీ లీగల్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అప్పారావు, తెలుగు మహిళా రాష్ట్ర అధికార ప్రతినిధి రాజరాజేశ్వరి, రాష్ట్ర నాయకుడు నాగేశ్వరరావు, మండల కో ఆర్డినేటర్ తాజుద్దీన్, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సీఐ మోహన్‌బాబుకు అభినందనలు

సత్తుపల్లిటౌన్: సత్తుపల్లి టౌన్ సీఐగా మోహన్‌బాబు బాధ్యతలు స్వీకరించటంతో ఆదివారం పలువురు కలిసి అభినందన తెలిపారు. ఈ సందర్భంగా శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో గౌరిగూడెం సర్పంచ్ ముత్తారెడ్డి, కృష్ణారెడ్డి, గణేష్, కోటేశ్వరరావు, రవీందర్‌రెడ్డి ఉన్నారు.

ఇరువురిపై కేసు నమోదు

చింతకాని: మండలంలోని అనంతసాగర్ గ్రామానికి చెందిన సింగారపు అంజయ్య, మమతలు అదే గ్రామానికి చెందిన సింగారపు కోటేశ్వరమ్మ పొలంలోకి వచ్చి అసభ్య పదజాలంతో దూషిస్తూ.. చంపుతానని బెదిరించారు. దీంతో కోటేశ్వరమ్మ స్థానిక పోలీస్‌స్టేషన్‌లో చేసిన ఫిర్యాదు మేరకు ఎస్సై రాజేందర్ ఇరువురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వ్యక్తిపై..

సత్తుపల్లిటౌన్: మండలంలోని కాకర్లపల్లికి చెందిన కె.రాంబాబు తన భార్యను అదనపు కట్నం తేవాలని వేధింపులకు గురిచేస్తున్నాడు. దీంతో భార్య కె.శ్రావణి స్థానిక పోలీస్‌స్టేషన్ లో చేసిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ఎంపీపీకి అభినందన సభ

తల్లాడ: తల్లాడ ఎంపీపీగా నాలుగేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆదివారం మండల పరిషత్ కార్యాలయంలో దొడ్డా శ్రీనివాసరావు అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనువాసరావును పలువురు అభినందించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ కె.శ్రీదేవి, సూపరింటెండెంట్ వాణిశ్రీ, సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్థిక సాయం



బాధితుడు సురేష్‌కు నగదును అందిస్తున్న దృశ్యం

సత్తుపల్లి: ఎన్టీఆర్ నగర్‌కు చెందిన కంభపాటి సురేష్ ఆరు నెలలుగా పక్షవాతం వచ్చి కాలు, చెయ్యి చచ్చుపడిపోయింది. వారి దీన స్థితిని తెలుసుకున్న కిన్నెర వెంకటేశ్వరరావు, బేబి శ్రీలక్ష్మి దంపతులు బాధితుడి ఇంటికి వెళ్లి బీజేఆర్ సర్వీస్ సొసైటీ ద్వారా రూ.10వేలు ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో ఎస్.పుల్లారావు, నాగేశ్వరరావు, నూతక్కి నవకుమార్, శ్రీనివాసరావు ఉన్నారు.

కొనసాగుతున్న పంచాయతీ కార్మికుల సమ్మె

ఏన్కూరు: మండలంలోని ఎంపీఓ కార్యాలయం ఎదుట పంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మె ఆదివారం 32వ రోజుకు చేరుకుంది. ఈ సమ్మెలో వైరా నియోజకవర్గ కాంగ్రెస్ నాయకురాలు బానోత్ విజయభాయి పాల్గొని సంఘీభావం తెలిపారు. కార్మికుల సమస్యలు పరిష్కరించాలన్నారు. అనంతరం సహపంక్తి భోజనం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వెంకటేశ్వర్లు, సత్యనారాయణ, ప్రహ్లాదరావు, శివకుమార్, ప్రభావతి రెడ్డి, రోశయ్య తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ నాయకుడికి మాతృ వియోగం

తల్లాడ: మండలంలోని వెన్నపేట గ్రామంలో ఆదివారం బీఆర్‌ఎస్ నాయకులు అనుమోలు బుద్ధిసాగర్‌కు మాతృ వియోగం కల్గింది. ఆమె మృతిపై పలువురు నాయుకులు, ప్రజా ప్రతినిధులు సంతాపం తెలిపారు.

వైద్య శిబిరం విజయవంతం

సత్తుపల్లిటౌన్: సత్తుపల్లి జవహర్‌నగర్‌లోని విశ్రాంత ఉద్యోగుల సంఘం భవనంలో ఆదివారం నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. వరంగల్ శరత్ మాక్సివిజన్ ఆస్పత్రి వైద్యులు, సిబ్బంది సాయి వినయ్, వంశీలు పరీక్షలు నిర్వహించారు. ఆపరేషన్లు అవసరమైన వారిని వరంగల్ ఆస్పత్రికి తరలించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగుల సంఘం జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు వి.చెంచిరెడ్డి, సత్తుపల్లి యూనిట్ ప్రధాన కార్యదర్శి బాబు, అజీముద్దీన్, యోగానంద్, వాణి పాల్గొన్నారు.

కట్లేరు కాల్వలో పూడికతీత

ఎర్రుపాలెం: మండలంలో అయ్యవారిగూడెం నుంచి మామునూరు వరకు ఉన్న కట్లేరు కాలువలో చెత్తచెదారంతో నిండిపోవడంతో సాగు నీరు ప్రవహించడం లేదు. రైతుల విజ్ఞప్తి మేరకు అయ్యవారిగూడెం గ్రామ సర్పంచ్ గోసు రామారావు స్పందించి సొంత ఖర్చులతో జేసీబీతో కట్లేరులో పూడిక తీత తీయించారు. తాత్కాలికంగా సమస్య పరిష్కారానికి నోచుకోవడంతో సర్పంచ్ గోసు రామారావుకు పలువురు రైతులు కృతజ్ఞతలు తెలిపారు.

ఆర్టీసీ విలీన బిల్లు ఆమోదం హర్షణీయం

కల్లూరు: టీఎస్ ఆర్టీసీ విలీన బిల్లుకు శాసనసభ ఆమోదముద్ర వేయడం సంతోషకరమని ఆర్టీసీ కార్మికులు యనమాల నాగరాజు, కిన్నెర ఆనందరావు, వైఎస్ రావు, నల్లగట్ల మారేశ్వరరావులు హర్షం వ్యక్తం చేశారు. ఆదివారం కల్లూరులో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ.. ఆర్టీసీ కార్మికుల కుటుంబాల్లో వెలుగులు నింపిన సీఎం కేసీఆర్‌కు జీవితాంతం రుణపడి ఉంటామన్నారు. ఈ సందర్భంగా కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో ఆర్టీసీ కార్మికులు కంచి శాంసన్, జీనుగు నాగరాజు, మరకాల రత్నాకర్, డీవీ రావు, రంజాన్, మురళీకృష్ణ, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి

తెలంగాణ సిద్ధాంత కర్త, ఉద్యమ స్ఫూర్తి ప్రధాతగా తెలంగాణ ప్రజల గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోయిన ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతిని ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పలు గ్రామాల్లోని ప్రధాన సెంటర్లు, కార్యాలయాల్లో పలువురు అధికారులు, నాయకులు జయశంకర్ చిత్రపటం, విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. వక్తలు మాట్లాడుతూ.. రాష్ట్ర సాధనకోసం అహర్నిసలు కృషి చేసిన ఆయన మన నుంచి దూరం కావడం భాదాకరమన్నారు. రాష్ట్ర ఏర్పాటుకు ఆయన చేసిన సలహాలు, సూచనలు భావితరాలకు ఉపయోగపడతాయన్నారు.

– సాక్షి నెట్‌వర్క్



సత్తుపల్లిరూరల్: 15వ బెటాలియన్‌లో.. నివాళులర్పిస్తున్న కమాండెంట్ రాములు



ముదిగొండలో..



బోనకల్: తహసీల్‌లో..



ఎర్రుపాలెంలో..



సత్తుపల్లిలో ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న జేఏసీ నాయకులు



చింతకాని: మండల పరిషత్ కార్యాలయంలో..



వైరారూరల్: జయశంకర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎంపీపీ పావని



కొణిజర్ల: జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పిస్తున్న విశ్వబ్రాహ్మణులు

గృహలక్ష్మి పథకానికి రూ.5 లక్షలు ఇవ్వాలి



మాట్లాడుతున్న జాజిరి శ్రీనివాస్

సత్తుపల్లిరూరల్: అర్హులైన పేదలందరికీ గృహలక్ష్మి పథకానికి రూ.5 లక్షలు ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు జాజిరి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. దీని కొరకు దరఖాస్తులు స్వీకరించాలని కోరారు. స్థానిక విశ్వశాంతి పాఠశాలలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సత్తుపల్లి మండల కమిటీ సమావేశం ఆదివారం ఐనంపూడి సనందన్‌రావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ.. గత ప్రభుత్వాలు పేదలకు కట్టించిన పెంకుటిల్లు, ఇందిరమ్మ పక్కా గృహాలు మాదిరిగా నిర్మించి ఇవ్వాలని, రేషన్ కార్డులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలన్నారు. ఈ సమావేశంలో మండల కార్యదర్శి లక్ష్మణ్‌రావు, బాయమ్మ, స్వప్న, వెంకటేశ్వరరావు, రాములు, కృష్ణ, శ్రీను, కుమారి, సునీత, లక్ష్మి, రాము, పుష్పావతి పాల్గొన్నారు.